సీఎం జగన్‌తోనే పేదరిక నిర్మూలన

- దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- 42వ వార్డులో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు


యువతతో మమేకమైన వాసుపల్లి..


42వ వార్డు ప్రచారంలో స్థానికులకు అభివాదం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

తాటిచెట్లపాలెం : పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. జీవీఎంసీ 42వ వార్డులో ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైల్వేన్యూకాలనీ ఆర్చి వద్ద వాసుపల్లికి భారీ గజమాలతో పార్టీ శ్రేణులు ఆహ్వానం పలికారు. మహిళలు హారతులిచ్చి అభిమాన నాయకుడికి మద్దతు తెలిపారు. ప్రచారంలో భాగంగా వాసుపల్లి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు తెలిపాలని కోరారు. ముందుగా రైల్వే న్యూకాలనీలో గల వినాయక ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ముస్లింలు వాసుపల్లి చేసిన సేవలను ప్రదర్శిస్తూ తమ మద్దతు తెలిపారు. సుమారు 58 నెలలుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి తమను అధికారానికి చేరువ చేసాయని, జగన్ మోహన్‌రెడ్డి హయాంలో అన్ని రంగాలు, అన్ని వర్గాలు అభివృద్ధిపథాన సాగిపోతున్నాయని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీకి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. ప్రసాద్, పాత్రుడు, నాగమణి, జయలక్ష్మి, వెన్నెల వెంకటేష్, గణేష్, చిన్ని, శివ, జయమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లోనే సీఎం జగన్ స్థానం


వాసుపల్లికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

అభివృద్ధి ప్రధాత సీఎం జగన్‌ను ఓడించాలని ఎంత మంది కలిసి వచ్చినా ఉపయోగం లేదని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 42వ వార్డు ప్రచారంలో పాల్గొన్న ఆయన స్థానికులను నేరుగా కలిసి ఓటు అభ్యర్థించారు. అనైతికంగా జత కట్టిన నేతలకు ఓటమి తప్పదన్నారు. పేదల గుండెల్లో జగన్ శాశ్వత స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.


గడప గడపలో ప్రచారం చేస్తూ..


రైల్వేన్యూకాలనీ వద్ద భారీ గజమాలతో వాసుపల్లికి స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు


మహిళతో వాసుపల్లి ఆత్మీయ కరచాలనం


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న వాసుపల్లి

ముగిసిన నామినేషన్ల ఘట్టం


అభ్యర్థిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతారామ్మూర్తి

దాబాగార్డెన్స్ : వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. విశాఖ దక్షిణ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 38 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీ అభ్యర్థులు రెండు మూడు రోజులు ముందుగానే నామినేషన్లు వేశారు. వైఎస్సార్‌సీపీ నుంచి వాసుపల్లి గణేష్‌కుమార్ ఈ నెల 22న నామినేషన్ వేయగా, వాసుపల్లి భార్య ఉషారాణి, కుమారుడు సంతోష్ కుమార్ కూడా నామినేషన్లు వేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు బలపరిచిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఈ నెల 24న నామినేషన్ వేశారు. ఆయన భార్య చెన్నుబోయిన పద్మజ కూడా నామినేషన్ వేశారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ నుంచి కదిరి రాము, సమాజ్‌వాదీ పార్టీ నుంచి సూరాడ ఎల్లాజీ (హిజ్రా)తో పాటు కంటేటి శ్రీదేవి, గుంటు దుర్గాప్రసాద్, బూర శ్రీనివాసరావు, యర్రంశెట్టి సురేష్‌కుమార్, రావాడ తాతారావు, బుద్దవరపు వంశీ కీర్తికుమార్, కడగల ఈశ్వరరావు, కిలపర్తి మంగరత్నం, డోల జగదీష్, లగిసెట్టి తారకరామ్, బిపిన్‌కుమార్‌జైన్, బి. రోహిత్‌కుమార్ జైన్, మొయ్యి స్వామి బాబు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అభ్యర్థుల నామినేషన్లు శుక్రవారం పరిశీలించనున్నారు. ఈ నెల 29న నామినేషన్ల ఉపసంహరణకు సమయమిస్తారు. మే 13న పోలింగ్ కాగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

క్లుప్తంగా

కేజీహెచ్‌లో ఈ-లైబ్రరీ ప్రారంభం


ఈ-లైబ్రరీని ప్రారంభిస్తున్న వైద్యులు బుచ్చిరాజు, అశోక్‌కుమార్

మహారాణిపేట : కింగ్ జార్జి ఆస్పత్రి ఎనస్తీషియా విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ-లైబ్రరీని ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ -లైబ్రరీ వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని వారంతా ఉపయోగించుకోవాలని బుచ్చిరాజు, అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి, ఎనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి, చీఫ్ డైటీషియన్ హెచ్. వెంకట రమణమూర్తి, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ కల్పనా మౌళి పాల్గొన్నారు.

పేదల సంతోషమే జగనన్న ధ్యేయం


ఎంవీవీని గజమాలతో సత్కరిస్తున్న 27వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి, నాయకులు

బీచ్‌రోడ్డు : పేదవాడి సంతోషమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన కొనసాగించారని వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. గురువారం జీవీఎంసీ 27వ వార్డు అమర్‌నగర్‌లో 'మేము సిద్ధం' సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు, వృద్ధులు, దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకు వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి జగనన్న ఇంటి వద్దే పథకాలు అందించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం మళ్లీ జగనన్ననే సీఎంను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.వి. నారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోణి శివరామకృష్ణ, అల్లంపల్లి రాజబాబు, 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వర రెడ్డి, మత్స్యకార నాయకులు వాసుపల్లి జానకిరామ్, విశాఖ ఐటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీను, వినోద్, వాక కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ హుండీ ఆదాయం రూ. 20.18 లక్షలు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న శివజ్యోతి, వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు

సీతమ్మధార : ఆశీలమెట్టలో గల సంపత్ వినాయగర్ ఆలయ హుండీ గురువారం దేవదాయ శాఖ తనిఖీదారులు టి.రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. 28 రోజులకు రూ. 20.18 లక్షలు వచ్చాయి. బంగారం, వెండి, ఇతర దేశాల డాలర్లు భక్తులు స్వామికి సమర్పించినట్లు ఆలయ ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ టి. చోళన్ తెలిపారు. శివజ్యోతి, వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, దేవాలయ ఉద్యోగి జి.గోవిందరెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది లెక్కింపులో పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

అల్లిపురం : జీవీఎంసీ 33వ వార్డు సాయిబాబా వీధిలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాతో స్వామికి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి పాల్గొని నారాయణ సేవను ప్రారంభించారు. 33వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతల జోష్


33వ వార్డు నారాయణవీధిలో ప్రచారం చేస్తున్న పచ్చిరిపల్లి రాము తదితరులు


వెంకటేశ్వరమెట్టపై ప్రచారం చేస్తున్న బొడ్డేటి ప్రసాద్ తదితరులు

దాబాగార్డెన్స్/అల్లిపురం/జగదాంబ/మహారాణిపేట/ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం పార్టీ వర్గాల్లో జోష్ నింపుతోంది. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని పార్టీ నాయకులను ఓటర్లను అభ్యర్థించారు.


ప్రచారం చేస్తున్న నీలమ్మ వేపచెట్టు ఆలయ చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి తదితరులు


కొబ్బరితోటలో ప్రచారం చేస్తున్న లింగం శ్రీనివాస్, మూగి శ్రీనివాస్


30వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం తదితరులు


39వ వార్డులో ప్రచారం చేస్తున్న శారదా మహిళా మండలి సభ్యులు


35వ వార్డులో ప్రచారం చేస్తున్న అలపన కనకరెడ్డి తదితరులు

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


శ్రీమహదేవ్ మత్స్యకార సంక్షేమ సంఘం సభ్యులతో వాసుపల్లి


వైఎస్సార్‌సీపీలో చేరిన 33వ వార్డు టీడీపీ, జనసేన కార్యకర్తలతో వాసుపల్లి


34వ వార్డు జనసేన, టీడీపీ యువతతో వాసుపల్లి

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో శ్రీమహదేవ్ మత్స్యకార సంక్షేమ సంఘం సభ్యులు 80 మంది పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్‌కే రాజు, అధ్యక్షుడు సూరాడ ధనరాజు, ఉపాధ్యక్షుడు రాయితీ అప్పలకొండ, కార్యదర్శి చీపుల్ల నూకరాజు తదితరులు ఉన్నారు.

33వ వార్డు నుంచి..

జీవీఎంసీ 33వ వార్డుకి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన పలువురు వార్డు నాయకుడు ముత్తాబత్తుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. సీరపు నూకమ్మ, వెంకటలక్ష్మి, రామయ్యమ్మ, గౌరీ, మోహిత్‌కుమార్, సంపత్‌కుమార్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పచ్చిరపల్లి రాము, ముద్ద గోపాలకృష్ణ, తాడి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన, టీడీపీ యువత..

అల్లిపురం : 34వ వార్డు నాయకురాలు గాలి పార్వతి ఆధ్వర్యంలో కొబ్బరితోటకు చెందిన జనసేన, టీడీపీ యువత వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిని వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

36వ వార్డు నుంచి..

వార్డు నాయకుడు మాసిపోగు రాజు ఆధ్వర్యంలో వార్డు కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ సుజాహత్ ఆలీ, ఆయనతో పాటు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన సిద్ధి వినాయక వ్యాపారులు..

30, 37 వార్డులకు చెందిన శ్రీ సిద్ధి వినాయక వ్యాపారులు వార్డు నాయకుడు జి.ఆనంద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

32వ వార్డు నుంచి..

పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బోని దేవ, సురపతి అప్పన్న ఆధ్వర్యంలో నేరెళ్లకోనేరు, చెరువుగట్టు ప్రాంతాల నుంచి కొట్నాల రమేష్‌తో పాటు పలువురు యువత పార్టీలో చేరారు.

37వ వార్డు నుంచి చేరికలు..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 37వ వార్డు నుంచి జనసేన క్రియాశీలక యువత వైఎస్సార్ సీపీలో చేరింది. వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ సమక్షంలో పార్టీ సీనియర్ నాయకుడు మీసాల అశోక్‌కుమార్ నేతృత్వంలో వీరంతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కోడూరు నాని, వద్దాది పోలరాజు, ప్రదీప్ గణేష్, ధనరాజు, మీసాల అరవింద్, శీలా హరినాథ్ ఉన్నారు. శ్రావణ్, కనక, అమర్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ సుజాహత్ ఆలీని పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి

వైఎస్సార్ సీపీలోకి జనసేన కోబ్రా రాజు టీం..

జీవీఎంసీ 37వ వార్డు రెల్లివీధి జనసేన పార్టీకి చెందిన కోబ్రా రాజు టీం సభ్యులు వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కోబ్రా డ్యాన్స్ బృందం ఆనంద్, పాండు, అరుణ్, అనిల్, దిలీప్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి నాకౌట్ బాక్సర్ బోర..

దాబాగార్డెన్స్ : నాకౌట్ బాక్సర్ బోరా శ్రీనివాసరెడ్డి వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ గెలుపే లక్ష్యంగా వాసుపల్లికి మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు.


పార్టీలో చేరిన బాక్సర్ శ్రీనివాసరెడ్డితో వాసుపల్లి


37వ వార్డు జనసేన కార్యకర్తలతో వాసుపల్లి


పార్టీలో చేరిన జనసేన కోబ్రా రాజు టీం

సిరులతల్లికి పంచామృతాభిషేకం


కనకమహాలక్ష్మి అమ్మవారు

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో గురువారం త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి, ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు క్షీరాభిషేక సేవ..

కనమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్న ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పై పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891–2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు.

నారాయణ ప్రభంజనం



జేఈఈ మెయిన్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులతో నారాయణ కళాశాల యాజమాన్యం

సీతమ్మధార: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్లు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి.రామలింగేశ్వరరావు తెలిపారు. ఆశీలమెట్టలోని కార్యాలయంలో మాట్లాడుతూ ఆల్ ఇండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో తమ విద్యార్థులు 2, 12, 26, 29, 38, 41, 51, 103, 105, 129, 132 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఓపెన్ కేటగిరీలో చింటూ సతీష్‌కుమార్ 8వ ర్యాంకు, మజ్జి రిషివర్ధన్ 69, యలమంచిలి హర్షవర్ధన్ 267, అల్లు హేమంత్ 277, మచ్చా బాలాదిత్య 294, డాకి మాధవరావు 373, పిల్లా సృజన నారాయణ 649, మరాడాన భానుప్రకాష్ 820 ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

మలేరియా పట్ల అప్రమత్తం


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు


ర్యాలీ నిర్వహిస్తున్న దొండపర్తి యూపీహెచ్‌సీ వైద్యురాలు శ్రావణి, సిబ్బంది

మహారాణిపేట : దోమ కాటు వల్ల వచ్చే మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వరరావు అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో ర్యాలీ జరిపి మానవహారం నిర్వహించారు. రేసవానిపాలెం వద్ద మొదలైన ర్యాలీ టీబీ ఆస్పత్రి, సత్యం జంక్షన్ మీదుగా తిరిగి డీఎంహెచ్‌వో కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అప్రమత్తతోనే మలేరియాను నివారించొచ్చన్నారు. జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతి ప్రభ, జిల్లా మలేరియా అధికారి తులసీరాజ్ రీజినల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత, జిల్లా మీడియా విస్తరణాధికారి (డెమో) బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దొండపర్తి యూపీహెచ్‌సీలో..

సీతమ్మధార: గురువారం దొండపర్తి యూపీహెచ్‌సీ వైద్యురాలు శ్రావణి దోమకాటు మలేరియా నివారణకు కరపత్రాలు పంచి పెట్టారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

బాపన ముత్యాలమ్మకు వాసుపల్లి పూజలు


అమ్మవారికి పూజలు చేస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 37వ వార్డులో వెలసిన శ్రీబాపన ముత్యాలమ్మ పండగ మహోత్సవంలో దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు చింతపల్లి వీరన్న, అధ్యక్షుడు చిత్తూరు పోలరాజు, కార్యదర్శి సీహెచ్ బాబ్జి, కమిటీ సభ్యులు వాసుపల్లిని సత్కరించారు.

స్వామి వివేకానంద సంస్థలో వేసవి శిక్షణ శిబిరం

జగదాంబ : స్వామి వివేకానంద సంస్థలో ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29 నుంచి సంస్థలో భగవద్గీత అధ్యయం, సంకీర్తనలు, పురాణ ఇతిహాసాలు, కోలాటం ఉచితంగా నేర్పుతామన్నారు. ఆసక్తి ఉన్నవారు సంస్థలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.